## జై శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో గణనాథుని శోభయాత్ర



**మునుగోడు, సెప్టెంబర్ 01 (నినాదం):** మునుగోడు నియోజకవర్గం. మరిగూడె మండలం ,దామెర భీమనపల్లి గ్రామంలో గణేశ్ చతుర్థి నవరాత్రుల సందర్భంగా ఐదవ రోజు ఘనంగా పూజలు నిర్వహించి అనంతరం గణనాథుని శోభయాత్ర జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, జైశ్రీరామ్ యూత్ కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అస్తవ్యస్తమైన డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలి

### సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 1 (నినాదం) :** సూరారం డివిజన్లో అస్తవ్యస్తంగా మారిన భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించాలని మెట్రో వాటర్ వర్క్స్ జిఎం మాధవి కి సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలు కానీ లక్ష్మణ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కీలుకాని లక్ష్మణ్, పసుల అంజయ్యలు మాట్లాడుతూ.. సూరారం డివిజన్ షాపూర్ నగర్ సంజయ్ గాంధీ నగర్, న్యూ షాపూర్ నగర్, కళావతి నగర్, వివిధ బస్తీలలో పాతిక సంవత్సరాల క్రితం చేసిన భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారై బస్తీలలో రోడ్లమీద మురుగునీరు వరదలా ప్రవహిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. పాతిక సంవత్సరాల క్రితం ఉన్న జనాభా ప్రాతిపదికన డ్రైనేజీ వ్యవస్థ నిర్మించారని దానికి ఇప్పుడు నాలుగు రెట్లు జనాభా పెరిగి పెద్దపెద్ద అపార్ట్మెంట్లు, బిల్డింగులు వెలసి భూగర్భ డ్రైనేజీ లైన్లు నిండిపోయి మ్యానువల్స్ నుంచి మురుగునీరు బయటికి వస్తుందని పేర్కొన్నారు. గతంలో కూడా సంబంధిత అధికారులకు సిపిఎం పార్టీ నుండి వినతిపత్రం అందజేశామని, తాత్కాలికంగా డ్రైనేజీ లైన్లు, మ్యానువల్స్ క్లీన్ చేసి వెళుతున్నారని, మళ్లీ వారం తర్వాత ఉన్నటువంటి సమస్య పునరావృతం అవుతుందని దీనివలన బస్తీ ప్రజలు, విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని రోగాల బారిన పడుతున్నారని జిఎంకు వివరించారు. వెంటనే సూరారం డివిజన్లో ఉన్న అన్ని బస్తీలలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి సమస్యను శాశ్వత ప్రాతిపదికన పరిష్కారం చేయగలరని లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆయా బస్తీల ప్రజలను సమీకరించి సంబంధిత అధికారుల కార్యాలయాలను ముట్టడిస్తామని ప్రకటనలో వివరించారు. ఈ కార్యక్రమంలో మధు సత్యనారాయణ నాగరాజు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాథుడికి వీడ్కోలు



**కోదాడ,సెప్టెంబర్ 1(నినాదం):** అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలోనీ 7వ వార్డులో సోమవారం వినాయక నిమర్జనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఐదు రోజుల పాటు జరిగిన ఉత్సవాల అనంతరం, స్థానిక కమిటీ సభ్యులు గణేష్ విగ్రహ నిమజ్జన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నృత్యాలు చేస్తూ గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో భక్తులు భారీగా హాజరై విజయవంతం చేశారు.

## బిఆర్ఎస్ భారీ రాస్తారోకో



**చింతపల్లి, సెప్టెంబర్ 1(నినాదం):** రైతులు సుభిక్షంగా ఉండాలన్న కెసిఆర్ ఆశయ మేరకు నిర్మించిన కాలేశ్వరం పట్ల కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలను నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో మల్లెపల్లి మండల కేంద్రంలో సోమవారం భారీ రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి నదీ జలాలను ఆంధ్రకు తరలించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నట్లు ఆరోపించారు.సీబీఐకి కాళేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసేయడమే అని ఆయన తెలిపారు.నిన్నటిదాకా సీబీఐ పైన వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్కరోజులోనే మాట ఎందుకు మార్చాడని ఆయన ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి ప్రజాక్షేత్రంలో తగిన గుణపాఠం తప్పదు తస్మాత్ జాగ్రత్త అని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు,యువజన విభాగం నాయకులు, విద్యార్థి విభాగం నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాథునికి పూజలు



**మునుగోడు ,సెప్టెంబర్1( నినాదం):** మునుగోడు మండల కేంద్రంలోని, గణేష్ నవరాత్రుల సందర్భంగా 9వ వార్డు గణేష్ నగర్ కాలనీలో గణనాథునికి ఘనంగా 5వ రోజు పూజలు నిర్వహించారు. మొదటిరోజు శివరాత్రి వెంకన్న మంగమ్మ దంపతులు, రెండవ రోజు కమిటీ సభ్యులు, మూడవ రోజు పందుల యాదయ్య యాదమ్మ దంపతులు, నాలుగవ రోజు కుంటల భాస్కర్ రాజేశ్వరి దంపతులు, ఐదవ రోజు నీలకంఠ రామచంద్రం యాదమ్మ దంపతులు, ఆరవ రోజు శివరాత్రి దశరథ విజయ దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో, కమిటీ సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# నాడు అపరిశుభ్రం నేడు పరిశుభ్రం

### చేవెళ్ళ ఎమ్మెల్యే స్వగ్రామం చించల్ పేట అన్ని విధాల అభివృద్ధి

### ఉత్తమ గ్రామ పంచాయతీగా గుర్తించాలని వినతి



**వికారాబాద్, సెప్టెంబర్ 1(నినాదం):** ఒకనాడు అపరిశుభ్రతకు ఆనవాలుగా ఉన్న గ్రామం నేడు అన్ని విధాలుగా అభివృద్ధి చెంది పరిశుభ్రమైన గ్రామంగా విరాజిల్లుతోంది. వివరాల్లోకి వెళితే వికారాబాద్ జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం చించల్ పేట గ్రామం నేడు పరిపూర్ణ మైన అభివృద్ధి నోచుకోని మండలంలోనే ఆదర్శగ్రామంగా నిలిచింది. ఈ అభివృద్ధికి ప్రధాన కారణం ఈ గ్రామానికి చెందిన కాలె యాదయ్య ఎమ్మెల్యేగా మూడు పర్యాయయాలు చేవెళ్ళ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించడమేనని చెప్పవచ్చు. ఆయనకు గ్రామంలో కొంత వ్యతిరేకంగా కొందరు వ్యవహరించి తప్పుడు కూతలు కూసిన అవి ఏవి మనుసులో పెట్టుకోకుండా జన్మనిచ్చిన గ్రామానికి కపటం లేకుండా ఇది లేదు అనకుండా అన్ని విధాలుగా అభివృద్ధి చేయించడం విశేషం. ఇటీవలే రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు,సీతక్క, లక్ష్మణ్ ల చేతులమీదుగా లక్షలాది రూపాయలు విలువచేసే అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు నిర్వహించుకున్నారు. ఒకనాడు ఈ గ్రామం అపరిశుభ్రతకు అలవాలంగా ఉండేది వర్షాకాలం వచ్చిందంటే అధికారులకు ముందుగా గుర్తుకు వచ్చే గ్రామాల్లో ఈ గ్రామం మొదటిదిగా ఉండేది. వర్షాలు కురుశాయంటే డేరియా, విశజ్వరాలు, తదితర అంటూ వ్యాధులు గ్రామాన్ని ఆవహించి పలువురు అస్వస్థతకు గురైయ్యే వారు. పరిస్థితులు ఆందోళంకరంగా ఉండేవి. అంతేకాకుండా వర్షం పడితే బురదమయంగా మారేది. గ్రామం మొత్తం ఎర్రమట్టి నేల కావడంతో దుస్తులు, అరికాళ్ళు పూర్తిగా ఎర్రగా మారి ఇబ్బబందికరంగా ఉండేది. నేడు గ్రామంలో ప్రతి వీధి, ప్రతి రోడ్డు నాణ్యమైన సీ సీ రోడ్ల నిర్మాణంతో మెరిసి పోతున్నాయి. అదేవిధంగా 90 లక్షల రూపాయల వ్యయంతో పూర్తిగా అండర్ డ్రైనేజీ నిర్మాణం చేయించారు. దీంతో మురుగు నీరు చేరి ఇబ్బంది లేకుండా పోయింది. గ్రామానికి మరో పెద్ద సమస్య గ్రామ సమీపంలో మూసి నది ప్రవాహం దీంతో వర్షాకాలం గ్రామానికి చేరుకోవాలంటే తీవ్ర ఇబ్బంది కరంగా ఉండేది. రైతులు పొలం పనులు చేసుకోవడానికి సహితం మూసి నది దాటి వెళ్ళాలాల్సిన పరిస్థితి ఉండేది. వర్షాలు స్థానికంగా కురిసిన పై భాగంలో కురిసిన మూసి నది ప్రవాహం అధికంగా ఉంటుంది. దీంతో గ్రామస్తులు కాకపోకలు సాగించాలంటే ఇబ్బందిగా ఉండేది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య మూసినది పై 4.80 కోట్ల రూపాయలతో వంతెన నిర్మాణం చేయించారు. దీంతో సమస్య తీరింది. అదే విధంగా రావాణ పరమైన ఇబ్బందులు లేకుండా గ్రామానికి రాకపోకలు సాగించేందుకు వికారాబాద్ నుండి చిలుకూరు రోడ్డు నుండి గ్రామం మీదుగా అకన్నాపూర్, నారేగూడ మీదుగా తిరిగి చిలుకూరు రోడ్డుకు కలిసే విధంగా బిటి రోడ్డు నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి. ఇదివరకే గ్రామం వరకు సింగిల్ రోడ్డు ఉంది. ప్రస్తుతం ఈ రోడ్డు డబుల్ రోడ్డుగా నిర్మాణం కొనసాగుతోంది. దీంతో రవాణా సమస్య తీరింది. గ్రామానికి పరిపాలనను నిర్వహించే గ్రామ పంచాయతీ భవనాన్ని 20లక్షల రూపాయల వయ్యంతో నిర్మాణం చేయించారు. గ్రామస్తులకు ప్రథమ వైద్య చికిత్సల నిర్వహణ కోసం అన్ని సౌకర్యాలతో ఆరోగ్య ఉప కేంద్రం భవనాన్ని 20 లక్షల నిధులతో నిర్మించారు. చిన్నారులకు విద్యా బుద్దులు నేర్పించి వారిని చదువు, ఆట పాట ల వైపు మళ్లించే అంగన్వాడీ కేంద్రం నిర్వహణకోసం 15లక్షల రూపాయల నిధులతో భవనాన్ని నిర్మించారు. గ్రామానికి చెందిన డ్వాక్రా మహిళలు వారి సంఘాల కార్యాకలాపాలు నిర్వహించడం కోసం 20 లక్షల రూపాయలతో డ్వాక్రా భావనాన్ని నిర్మించారు. ఎస్సీ సామాజిక వర్గాలకు అన్ని విధాలుగా ఉపయోగపడెందుకు 30 లక్షల ఎస్ డీ ఎఫ్ నిధులతో ఎస్సీ కమ్యూనిటీ హాలును నిర్మించారు. అదే విధంగా బి సి కమ్యూటీ భవనాన్ని 20లక్షల ఎస్ డి ఎఫ్ నిధులతో నిర్మించారు. పశువులకు చికిత్స అందించే పశు వైద్యం కోసం పశువైద్యశాల భావన్నాన్ని 20లక్షల రూపాయల వ్యయంతో నిర్మించారు. విద్యార్థుల భవితకు ఆలయాలు విద్యాలయాలైన పాఠశాల నిర్వహణ కోసం పాఠశాల భవన సముదాయాన్ని అన్ని సౌకర్యాలతో నిర్మాణం చేయించారు. గ్రామానికి ఏలోటు లేకుండా గ్రామంలో విధిగా ఉండాల్సిన ప్రతి సౌకర్యాన్ని ఎమ్మెల్యే కాలె యాదయ్య సమకూర్చడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాన్ని ఆదర్శగ్రామంగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉత్తమ గ్రామ పంచాయతీగా కూడా గుర్తింపునివ్వాలని అన్నారు.

ఎమ్మెల్యే లేకుండా ఈ గ్రామాన్ని ఈ విధంగా చూసే వాళ్ళము కాదని గ్రామస్తులు కొందరు తెలిపారు. గ్రామంలో సర్పంచ్ చేయడానికి ఒక్క పని మిగిలించకుండా ఎమ్మెల్యే యాదయ్య అన్ని విధాల వడ్డించిన విస్తరిని చేశారు. చక్కగా గ్రామపాలన చేయడం కొత్త రకం అభివృద్ధి ఏదైనా ఉంటే చేసుకోవమే ఒక్కటే భవిష్యత్తు సర్పంచ్ చేయాల్సిన పని. మొత్తానికి ఉన్న ఊరు రుణాన్ని ఎమ్మెల్యే తీర్చుకున్నాడు. అంతే కాకుండా నియోజకవర్గం ప్రజలకు సహితం గ్రామంలోనే అందుబాటులో ఉండటం విశేషం.







## అలుపెరగని పోరాటం చేసిన యోధుడు సురవరం సుధాకర్ రెడ్డి

### • మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 1 (నినాదం):** కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డికి నిజమైన నివాళి అంటే ప్రజల సామూహిక ఆస్తుల మీద, సామూహిక భద్రత మీద భరోసా కల్పించడమేనని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.సిపిఐ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ సోమవారం ఉండవెల్లి మండలం కంచుపాడు గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై మాట్లాడారు.ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు సురవరం అని, సుధాకర్ రెడ్డి తాను నమ్ముకున్న సిద్ధాంతం కోసం జీవితకాలం ప్రజా సమస్యలపై పోరాటం చేసి ఎన్నో ప్రజా విజయాలు సాధించారని అన్నారు. జాతీయ స్థాయిలో ఎదిగి మన జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించి రాష్ట సాధనలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ సిద్దాంతాల ద్వారా రాజ్యస్థాపన జరగాలని ఆయన కలలు కన్నారని, ఈ దేశంలో కమ్యూనిస్టు పార్టీల మనుగడ ఉన్నంతవరకు సురవరం సుధాకర్ రెడ్డి చిరస్మరణీయుడుగా ఉంటారని ఆయన కొనియాడారు.

## పదో తరగతి విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ



**ఎల్కతుర్తి సెప్టెంబర్1(నినాదర్):** మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నటువంటి పదో తరగతి విద్యార్థినీ విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేశారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ సూచన మేరకు ఎల్కతుర్తి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆద్వర్యంలో. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు సులభంగా పాఠశాలకు వెళ్లేందుకు చదువులో వెనుకబడకుండా ఉండేందుకు ఈ సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని బండి సంజయ్ చేపట్టారు. ఈ సందర్భంగా మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలని. ఎవరు కూడా చదువులో ఆగిపోకూడదు అనే ఉద్దేశ్యంతోనే ఈ సైకిళ్ల పంపిణీ చేపట్టాం అని.పేద కుటుంబాల విద్యార్థులు ప్రయాణ సౌకర్యం పొందుతారు మంచి విద్య నేర్చుకుని భవిష్యత్తులో దేశానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ముఖ్యఅతిథిగా ఎల్కతుర్తి మండల %వీణా% విజయ్ కుమార్. సత్యనారాయణ. ప్రిన్సిపాల్ దుర్గ భవాని. ప్రిన్సిపాల్.స్కూల్ ఛైర్మెన్ ఆమేనా. విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు పాల్గున్నారు.

## ఘనంగా నవరాత్రోత్సవాలు



**కీసర, సెప్టెంబర్ 1 (నినాదం) :** కీసర మండలం, వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మరి బస్తి కాలనీ గణపతి మండపాలను నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మండపాల వద్ద స్వామివారి ప్రత్యేక పూజలు చేసి భక్తిలతో కలిసి హారతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి బస్తి వాసులు, శ్రీనివాస్ రెడ్డి కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## నగేష్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 1 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ బాలయ్య నగర్ లో బాలయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు ఈ నగేష్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బి ఆర్ ఎస్ నాయకులు కస్తూరి బాలరాజు హాజరై నగేష్ తో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్న ప్రసాదాలు భక్తులకు స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## గణేశుడికి ప్రత్యేకపూజలు



**సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 1 (నినాదం):** 23వ వార్డులో కొలువై ఉన్న భారీ గణనాథుని వద్ద సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. కమిటీ సభ్యులు పరశురాం బొజ్జ, దేశ గాని వెంకటరమణ , పిడమర్తి సంపత్ కుమార్, నాని, అనిల్ చిన్న పండు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఎన్విరాన్ మెంట్ సోషల్ ఫోరం జిల్లా అధ్యక్షుడిగా వెంకటేశం



**మునుగోడు, సెప్టెంబర్1 (నినాదం):** ఇండియన్ ఎన్విరాన్ మెంట్ సోషల్ ఫోరం పర్యావరణ ఉద్యమ సంస్థ నలగొండ జిల్లా అధ్యక్షుడిగా, జిట్టగోని వెంకటేశం ను ఆదివారం ఇండియన్ ఎన్విరాన్ మెంట్ సోషల్ ఫోరం జీడిమెట్ల రవీందర్ రాష్ట్ర అధ్యక్షులు సలహాతోప్రధాన కార్యదర్శి. డాక్టర్ తోట నరసింహ చారి మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతూ సమాజ అభివృద్ధి కోసం సామాజిక సేవలను అందించే విధంగా కొనసాగాలని ఆయన సూచన చేశారు. ఈ సందర్భంగా జిట్టగోని వెంకటేశం నియామకానికి సహకరించినవారికి ధన్యవాదాలు తెలిపారు.వారి వెంట ఐతరాజు సత్యం తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడలపై ఆసక్తి చూపాలి



**చేవెళ్ల, సెప్టెంబర్ 01(నినాదం):** యువత క్రీడాల్లో రానించాలని రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు ఆర్.అంజన్న, బాలన్న గౌడ్ సంజన్న గౌడ్ అన్నారు. సోమవారం చేవెళ్ల మండల పరిధి అంతారం గ్రామంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు ఆర్.అంజన్న, గ్రామస్తులు బాలన్నగౌడ్, సంజయ్యగౌడ్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఇందులో 6 టీంలు పోటీపడగా మొదటి విజేతలకు రూ.3 వేల, రెండో బహుమతి రూ.2 వేల, మూడోది రూ.1 వేలు అందజేశారు. ఆర్.అంజన్న మాట్లాడుతూ... యువత క్రీడలపై ఆసక్తి కనబరిచి రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రతిభ చాటాలని, త్వరలో మండల స్థాయి పోటీలు నిర్వహిస్తానన్నారు. కార్యక్రమంలో బేగరి భూపాల్, శేఖర్, కుమార్, వెంకటేశ్, శ్రీనివాస్, అనంతరాములు, రాజేందర్, నవీన్, శ్రీను గౌడ్, రాజు గౌడ్, ఉపాధ్యాయుడు పరమేశ్వర్, సుధాకర్, రామస్వామి, ప్రవీణ్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు శ్రీశైలం, ఆంజనేయులు గౌడ్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి పేదింటి ఆడబిడ్డలకు గొప్ప వరం

### ఉమ్మడి నల్లగొండ డిసిసి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి



**మునుగోడు ,సెప్టెంబర్1( నినాదం):** మునుగోడు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మునుగోడు మండలంలోని 18 గ్రామాలకు చెందిన, 66 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్, కుంభం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు అధికారులతో పాటు మండల ముఖ్య నాయకులు కలిసి లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.

## అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలి



**చింతపల్లి, సెప్టెంబర్ 1(నినాదం):** మండలంలోని అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలంతో పాటు, ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారీ ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద మండల సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా గాని, నేటి వరకు ఇండ్ల స్థలాల పంపిణీ గాని, ఇంటి నిర్మాణాలు గానీ సక్రమంగా జరగడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ ఇప్పటికైనా కళ్ళు తెరిచి అర్హులైన పేదలందరికీ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన మెమరాండమును తాసిల్దార్ రమాకాంత్ శర్మకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఉడుగుండ్ల రాములు, మండల కమిటీ సభ్యులు పోలే యాదయ్య, ఎండి సర్దార్, జెల్లా నరసింహ, కదారి కృష్ణయ్య, కదారి బాలయ్య, పి. మదార్, బచ్చనగోని వెంకటయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు